
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 245 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బేల వెలుతురు ఫిబ్రవరి 01:**
బేల మండలం శంషాబాద్ కు చెందిన కౌలు రైతు ఖోడే గోవింద్ కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మిగతా3లో..



# దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన
బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం
మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( వెలుతురు):**
వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మిగతా2లో..

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ



# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మిగతా2లో..

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

- రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( వెలుతురు):**
వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను మిగతా2లో..

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్



- పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
- రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
- తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా
- గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది
- తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం
- కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి
- 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను రూపకల్పన
- పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్
- ఇది సంక్షేమ బడ్జెట్-ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి
- కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 01:** మిగతా3లో..

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శాసన సభలో తీర్మానం

- మంత్రి పొన్నం ప్రభాకర్



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:**
కమండ్ కంట్రోల్ నుండి మీడియా తోమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల సర్వే లో శాసన సభ లో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకొని ముఖ్యమంత్రి , క్యాబినెట్ మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రక్రియ పూర్తి జరిగిందని చెప్పారు,దాని కార్యరూపం దాల్చడానికి సంబంధించి ఉదయం నుండి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,సహచర మంత్రులు చర్చించడం జరిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు ,వర్గీకరణ పై మిగతా3లో..

## వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

- ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
- ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
- బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

**అమరావతి,ఫిబ్రవరి1( వెలుతురు):**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, మిగతా2లో..

## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

మిగతా2లో..

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 ( వెలుతురు ):**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్దిని వివరించారు. 'ఈ మిగతా2లో..

## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా మిగతా2లో..
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**
తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో

# బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం



- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**
జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ మిగతా2లో..

(మొదటి పేజీ తరువాయి..)

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

### బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## ఇదో దివాళాకోరు బడ్జెట్

బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది' అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

### మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణకు ఏమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ది చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ది చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ది తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ది చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ది పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

### వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్

మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానిక విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జీఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫెనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

### వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన

వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడించారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బ్జడెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం' అని ఆర్థిక మంత్రి వివరించారు.

### దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్బర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

### బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్‌ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్‌ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తున్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.



# నేడు చిత్తడి నేలల పరి రక్షణ దినోత్సవం

## - మంత్రి కొండా సురేఖ

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:**



జీవ వైవిధ్య పరిరక్షణలో చిత్తడి నేలల పాత్ర అద్వితీయమైనదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఫిబ్రవరి 2న చిత్తడి నేలల (వెట్ ల్యాండ్స్) పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ తన భావాలను పంచుకున్నారు. "చిత్తడి నేలలు జీవ వైవిధ్యానికి ఆలవాలంగా వున్నాయి. కాలుష్య తీవ్రత కారణంగా పర్యావరణ అసమతుల్యతతో తలెత్తే దుష్ప్రభావాలను అరికట్టడంలోనూ, నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తడి నేలలు వడపోత వ్యవస్థగా పనిచేస్తున్నాయి. అరుదైన మత్స్య, వృక్షజాతుల జీవనానికి తోడ్పాటునందించడంతో పాటు వరదలను నియంత్రిస్తూ, దేశ, విదేశీ పక్షులకు ఆవాసాన్ని కల్పిస్తూ, చిత్తడి నేలలు ఈ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నాయి. సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తూ మానవాళికి జీవనభద్రతను కల్పిస్తున్నాయి" అని మంత్రి సురేఖ తెలిపారు. చిత్తడి నేలలకున్న ఈ ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశం 1982 లో చిత్తడి నేలల పరిరక్షణకు ఉద్దేశించిన రామ్సార్ కన్వెన్షన్ లో చేరిందని మంత్రి సురేఖ తెలిపారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో ఆధ్వర్యంలో ఈ ఏడాది 'మన భవిష్యత్తు కోసం చిత్తడి నేలల పరిరక్షణ' అనే నేపథ్యంతో ప్రపంచవ్యాప్తంగా సహజ ఆవాసాలైన చిత్తడి నేలల పరిరక్షణ కోసం అన్ని దేశాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మంజీర రిజర్వాయర్, పాకాల సరస్సు, కిన్నెరసాని రిజర్వాయర్, రామప్పా సరస్సు, అమీన్ పూర్ సరస్సులను చిత్తడి నేలలుగా గుర్తించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. మార్గదర్శకాలను అనుసరించి వీటిని త్వరలోనే నోటిఫై చేస్తామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వున్న చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో రూపొందించనున్న ఎకో టూరిజం పాలసీలోనూ చిత్తడి నేలల సైట్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. చిత్తడి నేలల పరిరక్షణలో ప్రభుత్వ కృషికి తోడు ప్రజల సహకారం అవసరమని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# చదువు ఆగకూడదు

## - మంత్రి సీతక్క






(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:**

ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరి విద్యా ప్రయాణంమధ్యలోనిలిచిపోకూడదని రాష్ట్ర మంత్రి సీతక్క సూచించారు, మలబార్ గోల్డ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చదువు సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం అని విద్యార్థులు ఎప్పుడు తమ చదువును మధ్యలో వదిలి వేయరాదన్నారు, విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడానికి ముందుకు వచ్చిన మలబార్ ట్రస్ట్‌కు హృదయపూర్వకం గా మంత్రి సీతక్క ఈ సందర్భంగా అభినందనలను తెలియజేశారు, అలాగే విద్యాదానం చేస్తూ.మరిన్ని విజయాలను సాధించండి అంటూ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ ప్రతినిధులు. విద్యా శాఖ ముఖ్య అధికారులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పిల్లల చదువుకు అండగా ఉంటాన్నారు.ఆయనతో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ విజయ బోయర్,మండల అధ్యక్షుడు వట్టిపెల్లి ఇంద్ర శేఖర్,మురళీధర్,దత్తా నిక్కం,దర్నె జీవన్,ఖోడే ప్రదీప్, గణేష్,మోరేశ్వర్,ఠాక్రే సందీప్,మాజీ సర్పంచ్ రాకేష్, పొత్ రాజ్ నవీన్,మహేష్, ప్రమోద్ రెడ్డి,పాయల్ సాయి,తదితరులు ఉన్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శాసన సభలో తీర్మానం

సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్ పై డిస్కస్ చేయడం జరిగిందన్నారు, ఆదివారం రెండవ తారీఖు ,మూడవ తారీఖు బీసీ కుల సర్వే కి సంబంధించిన సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు,5 వ తేదిన సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెట్టడం జరుగుతుందన్నారు, తరువాత సభలో చర్చకు పెట్టడం ద్వారా ట్రాన్స్పన్సీ గా ప్రజాస్వామిక విధానాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు,మా నాయకుడు ఉద్దేశ్యం మా పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు.మొదటి సారి ఈ రాష్ట్రంలో జరుగుతుంది.దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలి,అన్నిరకాల అంశాలు చర్చించడం జరిగింది.రేపు ,ఎల్లుండి సబ్ కమిటీ కూర్చొని కుల సర్వే నివేదిక పై చర్చించడం జరుగుతుంది.అనంతరం శాసన సభలో సమావేశం జరుగుతుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు, ఈ మీడియా సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు,

# కేసీఆర్ అంటే హిస్టరీ- రేవంత్ అంటే లాటరీ: కేటీఆర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:**

కేసీఆర్ కట్టె లేకుండ నడుసుడు కాదు.నీకు చేతనైతే కమిషన్లు లేకుండా ప్రభుత్వం నడుపు నేర్చుకో అని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శని వారం ఆయన మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ దెబ్బ ఎట్లా ఉంటదో నీ పాత గురువు చంద్ర బాబును అడుగు.అంతే కాకుండా మీ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ నీ వాళ్ళ అమ్మ సోనియమ్మ ను అడుగు కేసీఆర్ అంటే ఏమిటో తెలుసుందన్నారు. కేసీఆర్ అంటే హిస్టరీ.రేవంత్ అంటే లాటరీ.టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేడు అని కేటీఆర్ అన్నారు,నీ కంటే ముందు చాలా మంది సీఎంలుగా చేశారు. కేసీఆర్ పేరును నీవు కాదు కదా. కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరనీ కేటీఆర్ అన్నారు,రేవంత్.దమ్మూంటే సెక్యూరిటీ లేకుండా కొడంగల్ లగచర్లకి రా అంటూ రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరిన కేటీఆర్ అంతే కాకుండా నేను మహబూబాబాద్ పోయి లగచర్ల రైతుల



కోసం మీటింగ్ పెడుతా అంటే పర్మిషన్ ఇయ్యవు. కోర్ట్ కి పోయి పెర్మిషన్ తెచ్చుకోవాలి.రైతుల కోసం నల్గొండలో ధర్నా చేస్తాం అంటే పెర్మిషన్ ఇయ్యవు. ఆఖరికి దాశ్య నాయక్ తాండాకు వచ్చి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేస్తాం అంటే పెర్మిషన్ ఇయ్యవు.మేము బాజాప్తా కొడంగల్ పోతాం నీ సంగతేందే చూస్తామని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు,డా.



బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని మండిపడ్డారు,ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ ఎ మ్మెల్యే లు సబితా ఇంద్రా రెడ్డి, కౌశిక్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు.

అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది.

కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది.

ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా.

వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది.

ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది.

విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా...

మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి1 వెలుతురు):**



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

- రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించను న్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుం డగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

- దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
- నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**

దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ



రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# సంపాదకీయం..

## ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

# బీహార్ ఎన్నికల కోసం బడ్జెట్ ఇంధనం

- ప్రత్యే దృష్టితో వరాలు కురిపించిన నిర్మలమ్మ
- బడ్జెట్‌లో పలు పథకాలు ప్రకటించిన కేంద్రమంత్రి




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( వెలుతురు):**
ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రస్తుతం నితీశ్ కుమార్ నేతృత్వంతోని ఎన్‌డిఎ సర్కార్ ఉంది. అక్కడ మరోమారు అధికారం కోసం ఎన్‌డిఎ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం బీహార్‌లో జేడీయూతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ కీలక భాగస్వామి. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం.. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. బీహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బీహార్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. తాజా బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక కేటాయింపులు చేశారు. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయబోతోంది. అలాగే బీహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో యాభై వేల ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కేనాల్‌కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇక, బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. అలాగే ఐఐటీ పట్నాను కూడా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేందుకు బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్ పై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. 'బిహార్‌లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది' అని మంత్రి వెల్లడించారు. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది. బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

# నేడు వసంత పంచమి



- అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం

**బాసర, ఫిబ్రవరి1( వెలుతురు):**

మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడింది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపేట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిధిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు. ధృక్ పంచాంగం ప్రకారం .. ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం నుంచి పంచమి తిథి మొదలైంది.. ఫిబ్రవరి 3 సోమవారం ఉదయం 10.15 వరకు మాత్రమే ఉంది. సూర్యోదయానికి తిథి పరిగణలోకి తీసుకుంటాం కాబట్టి..వసంతపంచమి ఫిబ్రవరి 3 సోమవారమే జరుపుకోవాలని కొందరి వాదన. అక్షరాభ్యాసాలు నిర్వహించేవారు, ప్రత్యేక పూజలు చేసేవారు ఫిబ్రవరి 3 వతేదిఉదయం పది గంటల లోపే ముగించుకోవాలని పండితులు సూచిస్తున్నారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాంతులు అవుతారని భక్తుల నమ్మకం. అందుకే వసంత పంచమి ఘడియల్లో అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. . ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు

# మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం

- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రతిపాదనలపై సమీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**
తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



# భూభ్రమణాని వీక్షించగలం

- సోషల్ మీడియాలో అద్భుత చిత్రీకరణ దృశ్యాలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( వెలుతురు):**
భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ లద్దాఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న అంగ్‌చుక్.. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి వీడియో తీశారు. ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా క్రోడీకరించారు. ఇందులో భూమి ఎలా భ్రమిస్తోందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. భూ భ్రమణం గురించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. లద్దాఖ్‌లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండడం వల్ల వీడియో చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటి ఎదురుదెబ్బలు తగిలాయని.. కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకువెళ్లానని అన్నారు.

# ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

- మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి : నిరంజన్‌రెడ్డి

**జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి1( వెలుతురు):**



కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్లు మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం జరుగుతుందనేది ఒక కట్టు కథ మాత్రమే.

### - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:** కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం జరుగుతుందనేది ఒక కట్టు కథ మాత్రమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్,మెదక్ నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒక అగ్రకులానికి చెందినటువంటి వ్యక్తిని నియమించడమే దీనికి నిదర్శనమన్నారు.మేము బీసీ సంక్షేమ సంఘం తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంతోమంది బడుగు బలహీన వర్గాల వారు కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తే వాళ్ళని కాదని కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించడం కాంగ్రెస్ పార్టీలో కేవలం ఒకే కులానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని లింగంగౌడ్ బీసీ మేధావులకు సూచించారు.

## సేవాలాల్ జయంతిని సాధారణ సెలవుగా ప్రకటించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి గోర్ సేన విజ్ఞప్తి



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:** గోర్ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సేనా తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్ధరాక భవన్లో సేనా రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ నాయక్ బానోత్, ఉపాధ్యక్షులు రాజు నాయక్, హైదరాబాద్ అధ్యక్షులు సంజీవ్ నాయక్, ఉపాధ్యక్షురాలు దీపికా నాయక్ లు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత ఏపీలోని అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తాండలోని భీమానాయక్, ధర్మణిమాత దంపతులకు1739 ఫిబ్రవరి 15 న సేవాలాల్ జన్మించారని తెలిపారు. 2024 లో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలకు ఎంపీలకు, 33 జిల్లాల కలెక్టర్ లకు వినతిపత్రం ఇవ్వగా, సేవాలాల్ జయంతి రోజు ఐచ్చిక సెలవు ప్రకటించిందని, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. గురునానక్ జయంతి, మహావీర్ జయంతికి , అంబేద్కర్ జయంతికి ప్రకటించిన సాధారణ సెలవును సేవాలాల్ జయంతికి అమలు చేయాలని వారు కోరారు. గోర్ బంజారా లు తెలంగాణాలో 45 లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. వీరంతా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు కు పూర్తి మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. తమ విజ్ఞప్తిపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, సేవాలాల్ జయంతి నాడు సాధన సెలవుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, రాస్తారోకోలు చేపడతామని వారు హెచ్చరించారు. సమావేశంలో గోర్ సేన జిల్లాల నేతలు రాజు నాయక్, పురం దాస్ నాయక్, రమేష్ నాయక్, రాందాస్ నాయక్, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసీ లో నిధుల కొరత అభివృద్ధి పనుల్లో ఆలస్యం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 1:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి శనివారం నాడు డివిజన్ లో ఉన్న షిరిడి నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలపడంతో, కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి స్పందించి కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులుచెల్లించకపోవటం మరియు జిహెచ్ ఎంసీ లో నిధుల కొరత కారణంగా అభివృద్ధి పనుల్లో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహాయంతో డివిజన్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టారని అవి జరుగుతున్నాయని అదేవిధంగా సంబంధిత జీహెచ్ ఎంసీ ఉన్నత అధికారులతో మాట్లాడి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నవ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి ,విక్రమ్ ,వీరబాబు , రవీందర్ ,నర్సింగ్ రావు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయుసి జాతీయ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి ని కలిసిన కార్మిక నేతలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:** ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి తో శని వారం నాడు సమావేశమైన జాతీయ ఉపాధ్యక్షులు, కేరళ రాష్ట్ర ఐఎన్టియుసి ప్రెసిడెంట్ ఆర్, చంద్రశేఖరన్, తదితరులు కాగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గ్రామీణ స్థాయి నుండి ఇన్ఫార్మల్ సెక్టర్, వర్కర్స్ యొక్క సభ్యత్వ నమోదు ఆర్గనైజేషన్ పై చర్చించడం జరిగింది, జాతీయ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి అమూల్యమైన సూచనలు చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిలు ఎరగాని నాగన్న గౌడ్,ఆర్డి చంద్రశేఖర్ ,వి భాస్కర్ రెడ్డి, విద్యుత్తు 327 యూనియన్ రాష్ట్ర నాయకులు భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

- పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
- రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
- తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా
- గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది
- తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం
- కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి
- 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను రూపకల్పన
- పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్
- ఇది సంక్షేమ బడ్జెట్-ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి
- కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి
- ఆదిభట్ల మున్సిపాలిటి బిజెపి మాజీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్



ఆదిభట్ల వెలుతురు ఫిబ్రవరి 01:

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు.

అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది.

తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది.

కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది.

ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా.

వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది.

ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది.

విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా...

మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

## పకడ్బందిగా వార్షిక పరీక్షలు

- రంగారెడ్డి జిల్లాలో అధికారులతో కలెక్టర్ సమావేశం



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:** మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9 జరిగే సభ కు దండెం రాం రెడ్డి కి ఆహ్వానం



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, ఫిబ్రవరి 1:** జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, 1వ వార్డు రాజీవ్ గృహకల్ప లో ఫిబ్రవరి 9వ తేదిన జరగనున్న భారీ బహిరంగ సభ మరియు మహాత్మా జ్యోతిబా పులే, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి కి ఆయన నివాసంలో శని వారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కమిటీ సభ్యులు పనికెర కృష్ణ, మంచాల మరయ్య, తునికి భాస్కర్, నల్ల యాదయ్య, బాబురావు, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు,

## సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు

- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( వెలుతురు):** సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ఇది అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్ పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంను ఆమోదిస్తూ బడ్జెట్ లో ప్రస్తావన ఉందని తెలిపారు. సవరించిన అంచనా రూ.35,400 కోట్లలో ఇంకా రూ.12 వేల కోట్లు ఏపీకి ఇస్తామని స్పష్టం చేసిందని చెప్పారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు.

## ఇది పేదల ప్రజల బడ్జెట్ కాదు కార్పొరేట్ కమిషన్ల బడ్జెట్ : గుడ్ల అర్జున్

**తూర్కయంజాల్ వెలుతురు ఫిబ్రవరి 01:** దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్ అన్నారు అయన నిన్న ఓ ప్రకటనలో మాట్లాడుతూ 2025 - 26 సంవత్సర బడ్జెట్లో ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించలేదని ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టేనని అయన అన్నారు అలాగే దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు అని అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే అని అయన తెలిపారు ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడ బడ్జెట్ కేటాయింపులు జరగలేదని తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరమని అయన అన్నారు అలాగే మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరమని అలాగే నిన్న ప్రకటించిన 50.65 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత అని రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని అలాగే ప్రజల్లో ఎలా తిరుగుతారని అయన అన్నారు ఇది పేద ప్రజల బడ్జెట్ కాదు అని ఇది ముమ్మాటికీ కమిషన్ల బడ్జెట్ అని ఆయన అన్నారు



# న్యాయవాదులకు కోర్టు డైరీలు ,క్యాలెండర్ల పంపిణీ

- బొడ్డు బిక్షపతి గౌడ్.

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 1:**



హయత్ నగర్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ,టీపీసీసీ లీగల్ సేల్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా బొడ్డు భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో శని వారం న్యాయవాదులకు డైలీ మరియు కోర్టు క్యాలెండర్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ హయత్ నగర్ కోర్టు 20 సంవత్సరంల చరిత్రలో మొట్టమొదటిసారిగా డైరీలను మరియు క్యాలెండర్లను న్యాయవాదులకు పంపిణీ చేయడం జరిగిందని, అతి త్వరలో హైకోర్టు జస్టిస్ చేతుల మీదుగా నూతన బార్ అసోసియేషన్ను ప్రారంభించడం జరుగుతుందని భిక్షపతి గౌడ్ అన్నారు,ఈ సంవత్సరం హయత్ నగర్ కోర్ట్ చరిత్రలోనే లెక్కించదగ్గ విషయమని, హయత్ నగర్ కోర్టులో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని అతి త్వరలో కొన్ని కొత్త కోట్లు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు,నూతన జడ్జిల నియామకం కూడా అతి త్వరలో జరుగుతుందని చెప్పారు . ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు ఉపాధ్యక్షులు అంకూరి రవి, ప్రధాన కార్యదర్శి నందుడి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్ గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, కోశాధికారి తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, మహిళా కార్యదర్శి తూము సరిత కార్యనిర్వాహక సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, సింగపంగు రాజేష్, వేదం సాయి కృష్ణ, సునగంటి జయసుధ మరియు సీనియర్ న్యాయవాదులు మోడెమ్ ప్రభాకర్ గౌడ్, కూరపాటి వెంకటేశ్వర్లు, గజ్జలు సైదిరెడ్డి, టీ.సత్తయ్య, మంచాల శంకర్, కోర్టు సూపరింటెండెంట్ దార రాములు, కోర్టు సిబ్బంది సాంబ, రతన్, మహిళా సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు,



## వారేవ్వ ..

# రెవెన్యూ అధికారులా మజాకా ?



- సగం సగం కూల్చివేతలు దేనికి సంకేతం
- మేడిపల్లి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి అన్యక్రాంతం అవుతున్న సర్కారు భూములు



**మేడిపల్లి మండలం వెలుతురు ఫిబ్రవరి 01:** ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు భూములను అక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్లు అనేకసార్లు హెచ్చరించిన సర్కారు భూముల సంరక్షణకు క్షేత్ర స్థాయిలో ఆచరణ సాధ్యం కావాడం లేదు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/36 వరకు ఉన్న సర్కారు భూముల్లో గతంలో అనేకమంది భూ కబ్జా దారులు సర్కారు భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టి ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో ఈ ప్రాంతంలో చదరపు గజం స్థలం రూ.30 -35 వేల వరకు ఉంటుంది.ఇలాంటి ప్రభుత్వ స్థలాలను కాపాడి భవిష్యత్తులో బోడుప్పల్ కార్పొరేషన్ కు అవసరమైన సమీకృత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణ చేపట్టాలని గతంలో అప్పటి కమిషనర్ జిల్లా కలెక్టర్ కు నివేదికను అందించారు. అయితే స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు సదరు భూములపై అ కేసులు ఈ కేసులు ఉన్నాయంటూ నివేదికలు అందించడంతో అ ప్రయత్నం ముందుకు సాగలేదు.ఇదే సాకు చూపించి కొందరు భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలానికి ఇష్టారీతిన తప్పుడు పట్టాలు సృష్టించి క్రయవిక్రయాలు చేపట్టి కోట్లాది రూపాయల తమ జేబుల్లో వేసుకున్నారు.

### రెవెన్యూ అధికారుల కనుసైగల్లోనే ...

సర్కారు భూముల సంరక్షణ కోసం విధులను నిర్వర్తించాల్సిన అధికారులు భూ కబ్జాదారులకు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారనే అపవాదు ఉంది. అందులో భాగంగానే సర్కారు భూముల్లో చేపట్టే నిర్మాణాల విషయంలో ఎవరైనా ఫిర్యాదు చేస్తే సదరు ఫిర్యాదు దారుడి వివరాలను కబ్జాదారులకు అందచేయాడం పరిపాటిగా మారింది.లేదంటే ఉన్నతాధికారుల నుండి వత్తిడి వస్తే తప్పదు అనే విధంగా సగం సగం కూల్చివేసి చేతులు దులుపుకోవాడం రెవెన్యూ అధికారులకు వెన్నతో పెట్టిన విద్యా అని కార్పొరేషన్ ప్రజలకు తెలిసిన విషయమే!

### కోట్ల రూపాయల విలువ చేసే భూముల హాం ఫట్ ...

సర్కారు భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయల విలువ చేసే భూములు అన్యక్రాంతం అవుతున్నాయి. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని12,13 డివిజన్ల పరిధిలోని పలు చోట్ల శని,ఆదివారాలు లేదా వరుస సెలవులు వస్తే చాలు కబ్జా చేసిన స్థలాలలో రాత్రి పగలు అనే తేడానే లేదు రెండు రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసి సున్నాలు వేయడం ఎవరైనా అధికారులు కూల్చివేతల కోసం వస్తే మహిళలను,వృద్ధులను సదరు ఇండ్లలో ఉంచడం ప్లాన్ ప్రకారం జరుగుతుంది. ఈ ఐడియాలు కూడా సదరు రెవెన్యూ అధికారులే ఇస్తున్నారనే అనుకుంటున్నారు.

### ఖద్దరు నేతల కనుసైగల్లోనే కబ్జాలు...

సర్కారు భూములను చేరపట్టడంలో కొందరు ఖద్దరు నేతల ప్రమేయాలు తప్పక ఉంటాయనేది జగమెరిగిన సత్యం అనేది అందరికీ తెలిసిందే. పాత పట్టాల ఆధారంగా తప్పుడు పట్టాలు సృష్టించి అమాయకపు పేదలకు అమ్మటం అలా వచ్చిన డబ్బులను సొమ్ము చేసుకోవడం అందరికి తెలిసిందే. రాజకీయ నాయకుల మాయ మాటలు నమ్మిన కొందరు అమాయకపు ప్రజలు తమకు కార్పొరేషన్ పరిధిలో స్వంత ఇళ్ళు వస్తుంది స్వంత ఇంటి కళ నెరవేరుతుందనే అశతో అప్పో సప్పో చేసి మరీ నాయకుల చేతుల్లో నగదు కుమ్మరిస్తున్నారు.తీరా అలా కట్టిన ఇంటిని కూల్చివేస్తే కనీసం వారిని అదుకునే నాధుడే లెకుండా పోతారు.ఇలా సొమ్ము పోయి, అటు స్థలం పోయి రెంటికీ చెడ్డ రేవడిలా అనేక మంది కాళ్లారిగేలా ఇంకా నాయకుల ఇండ్ల చుట్టు తిరిగే వారు అనేకం ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

# ఈనెల 10 నుంచి నులిపురుగుల నివారణ దినోత్సవం

- అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఈనెల 10 నుండి 17 వ తేది వరకు 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తెలిపారు.శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేషనల్ వామింగ్ డే సమీక్షా సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారిరఘునాథరావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 నుండి 17 తేది వరకు జిల్లాలో 1 -19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కాలేజీలలోఈ మాత్రలను అందించాలన్నారు. అంతే కాకుండాఆశా, అంగన్ వాడీ వర్కర్లు వారి వారి పరిధిలో ఇంటింటికి వెల్లి అందించేలాచర్యలుతీసుకోవాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్రం, 2-3 పిల్లలకు మొత్తం మాత్ర పొడిచేసి అందించాలని, 3-19 పిల్లలకు మాత్రచప్పరించాలని సూచించారు. ఈ నెల 17 వ తేదిన మాపప్ డే నిర్వహించి పై తేదిలలో అందుబాటులో లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ద వహించి ఈ మాత్రలు అందించాలన్నారు.అనంతరం అదనపు కలెక్టరు జిల్లాలో మాతా శిశు మరణాల పై సమీక్ష నిర్వహించి చిన్న చిన్న సమస్యలతో శిశువుల మరణాలు సంభవిస్తున్నాయని, అలా జరుగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంతే కాకుండా గర్భందాల్చిన అనంతరం రోటీన్ చెకప్ కోసం ఆసుపత్రులకు వచ్చిన ప్రతిసారి తల్లికే కాకుండా కుటుంబసభ్యులకు కూడా బిడ్డ పుట్టిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన బిడ్డలలో ఏదైన అనారోగ్య సమస్య ఉన్నట్లయితే వారి చికిత్సకు కాలయాపన జరుగకుండా సరైన మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత డాక్టర్లదే అన్నారు. జిల్లాలో మొత్తం 5 శిశుమరణాలకేసులునమోదయ్యాయని అందులోరెండు వలసదారుల శిశు మరణాలు ఉన్నాయన్నారు. వలసదారులకు కూడా అవసరమైన మేరకు అవగాహన కల్పించి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వైద్య అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# వివేకానంద నగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితులైన - పిల్లి నాగమణి...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 1 వెలుతురు:**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు ,రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోతి ప్రణవ్ గౌడ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్, వివేకానంద నగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పిల్లి నాగమణి ని, శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలిగా నారంగ్ షాలిని జీతేందర్ ని నియమించడంతో శనివారం గాంధీభవన్ లో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం బి. బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వప్న గౌడ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆవేదన ప్రపంచానికి చాటెందుకే...

## లక్ష డప్పులు.. వేల గొంతులు ..

- బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్
- మాదిగల సాంస్కృతిక ప్రదర్శనకు మూడు వేల డప్పులు



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 01:**

ఎస్సీ వర్గీకరణ అమలలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యం పై మాదిగల ఆవేదన ప్రపంచానికి చాటెందుకే లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాదిగ జేఏసీ కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈ నెల 7న హైదరాబాద్ లో చేపట్టిన మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేసేందుకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి కొంగరకలాన్ గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్ పీఎస్ ) మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ మాదిగల న్యాయమైన పోరాటానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యంపైదనిరసనగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నగరంలో లక్ష డబ్బులు వేల గొంతులతో భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలువాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి మూడు వేల డప్పులతో బయలుదేర నున్నట్లు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో గూడూరు వెంకటేష్, జోగు అమరేందర్, బోసుపల్లి అరుణ్ కుమార్,గోపగళ్ల కృపాకర్ , శ్రీహరి ,నర్మగల్ల ప్రవీణ్ ,రామగల్ల శ్రీనివాస్,లింగళ్ళ మహేందర్,గోపగళ్ల రంజిత్ ,వెంకటేష్,ప్రశాంత్ ,ప్రేమ్ ,రుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రేయోభిలాషులు, ఆత్మీయులు మిత్రులారా ధన్యవాదాలు

- చైర్మన్, అమిగోస్ ఐఏఎస్ అకాడమీ ముస్కు రమణారెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:**



కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు తెలియగానే ఎంతో మంది మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు ముందుకు వచ్చి, ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతునిచ్చి, నన్ను ముందుకు నడిపించినందుకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రోత్సాహం, సహకారం వల్లే అనతి కాలంలోనే ఈ ప్రయాణంలో ఇంతవరకు రాగలిగాను. నాకోసం మీరు పడిన శ్రమ, చూపిన ప్రేమ ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ రానందుకు ఎలాంటి నిరాశ చెందడం లేదు. భవిష్యత్తులో ఇంతకంటే బలంగా మీ ముందుకు వస్తానని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను. ఎప్పటిలాగే మీకు అందుబాటులో ఉంటూ ఈ ప్రయణాన్ని మరింత ముందుకు కొనసాగిస్తానని తెలియజేస్తున్నాను. యువత, నిరుద్యోగులు, ఉద్యోగులకు నా సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని, వారి సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రతి ఒక్కరికి మరోసారి ధన్యవాదాలు..

# ఘనంగా వి ఎన్ జి ప్రాజెక్ట్స్ అధినేత విఎన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 1:**

వి ఎన్ జి ప్రాజెక్ట్స్ అధినేత వీరమల్ల నరసింహ్మా గౌడ్ ( వి ఎన్ గౌడ్)65వ జన్మదిన వేడుకలను నాగోల్ లోని ఆయన ప్రాజెక్ట్స్ కార్యాలయం ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి ఎన్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, కంఠమహేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్, వీరమల్ల జంగయ్య, వీరమల్ల లింగస్వామి, వీరమల్ల నరసింహ్మా, వీరమల్ల ఆంజనేయులు బంధుమిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## శంషిగుడా వార్డ్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు నమోదు కానీ అర్హులు నమోదు చేసుకోవాలి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 1 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కోరకు నూతనంగా స్వికరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతనంగా దరఖాస్తు చేసుకునేవారు, ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుని ఆన్ లైన్ లో పేరు రానివారు శంషిగుడా వార్డ్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకుని, అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసుకుని, ఫోటో తీసుకుంటే సర్వే ప్రక్రియ ముగిసినట్లే అని అట్టివారు మరల వార్డ్ ఆఫీస్ కు వెళ్లే అవసరం లేదన్నారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ కాబట్టి ప్రజలందరూ సమన్వనం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, సి.ఓ ముస్తఫా, ఆపరేటర్ ప్రభావతి, బిల్ కలెక్టర్ కుమార్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, రాజుగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి..

- వడ్డేపల్లి రాజేశ్వరరావు..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 1 వెలుతురు:**
వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కూకట్ పల్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు సి.హెచ్ నర్సింగ్ రావు, శ్రీలత ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు వారిని సత్కరించి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని పార్టీని మరింత పటిష్టం చేసి,అధికారంలోకి వచ్చే విధంగా అందరం సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్కయ్య, పిట్ల మనోహర్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నాగరాజు, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మాజీ మేయర్



**మేడిపల్లి, వెలుతురు:-**
పీర్జాదిగూడ నుండి పర్వతాపూర్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను స్థానిక సీనియర్ నాయకులు బోడిగే కృష్ణ, యాసారం మహేష్ తో కలిసి మాజీ మేయర్ అమర్ సింగ్ శనివారం పరిశీలించారు.. ఈ సందర్భంగా అమర్ సింగ్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు.. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకే ఈ రోడ్డు విస్తరణ పనులను మొదలు పెట్టినట్టు ఆయన వెల్లడించారు.. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం పనుల వేగాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు... పీర్జాదిగూడ - పర్వతాపూర్ మధ్య ప్రయాణ సమయం తగ్గి, నిత్యం ఎదురయ్యే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు ఆయన.. దీని వలన ప్రజలకు ఉన్నతమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## దొంతిరి హరిశంకర్ రెడ్డి కి ఘన సన్మానం



**మేడిపల్లి, వెలుతురు:-**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సాయి హిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మధు, కార్యదర్శి మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో ఉంటూ, డివిజన్ అభివృద్ధికి కృషి చేసి 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ప్రజ్వల హాస్పిటల్ ఎండి విక్టర్ ఇమ్మానియేల్, డివిజన్ లోని సాయి హిల్స్, శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు...



# బాధితులకు అండగా ఉంటాం: వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి, వెలుతురు:-**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగచెర్ల మేకల మండిలో మేకల రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్ళి వారికి సంఘీభావంగా ప్రకటించారు.. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. మేకల మండిలో గత 25 సంవత్సరాలుగా ఎన్నో సమస్యలు ఉన్న డబ్బులు ధ్యేయంగా కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.. ఇటీవల కాలంలోనే కాంట్రాక్టర్ ముగియడంతో అధికారులు మండికి తాళాలు వేశారని, దీంతో మండినే నమ్ముకొని ఉన్న కార్మికులు, రైతులు, కటింగ్ వాలాలు ఆందోళన చెందుతున్నారని వెల్లడించారు.. మండీ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారందరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారులతో మాట్లాడి ప్రస్తుతం సమస్యను పరిష్కారించి తాళాలు తెరిపించారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# 600 మంది రైతులకు లబ్ధి చేకూరే పైప్ లైను పనులకు గ్రీన్ సిగ్నల్

### అధికారులతో మాట్లాడి రైతుల సమస్యకు వెంటనే పరిష్కారం



**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 01:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో 600 మంది రైతులకు చెందిన సుమారు 3000 ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తానని లక్కారం గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన లక్కారం గ్రామ రైతులకు పిల్లాయపల్లి కాలువ నుండి పైపులైను ఏర్పాటు చేసి లక్కారం గ్రామ శివారులోని లొద్దికుంటను నింపుతామని హామీ ఇచ్చారు... వెంటనే నీటిపారుదల అధికారులతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు... పిలాయి పల్లి కాల నుండి పైప్లైన్ ద్వారా నీటి లిఫ్ట్ చేసి లొద్దికుంట ను నింపడం వల్ల మూడు గ్రామాల రైతుల బీడు భూములు సాగు చేసుకునే వెసులుబాటుతో పాటు ఈ కుంట నిలవడం వల్ల కట్టు కాలువ ద్వారా లక్కారం చెరువులోకి కూడా నీటిని మళ్ళించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పారు....



## జోగులాంబఅమ్మవారిబ్రహ్మోత్సవాలకు ముఖ్య మంత్రి కి ఆహ్వానం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 1:**
అష్టాదశ మహా శక్తి పీఠాలలో ఒకటైన ఆలంపూర్ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని శనివారం నాడు ఆహ్వానించారు. జోగులాంబ ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను, ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ , ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

**వికారాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# కాటమయ్య బోనమెత్తిన సమ్మన్న...







- శ్రీకంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టపాన లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్...
- సమ్మయ్య గౌడ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన గౌడ కులస్తులు



**ఇంటికన్నె వెలుతురు ఫిబ్రవరి 01:**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి) గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,50,116 (యాభై వేల నూట పద హార్లు రూపాయలు ) రూపాయల భారీ విరాళం ఇటీవల అందజేశారు.గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరగా శుక్రవారం శ్రీ సురమాంబ కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని జలాభిషేకం చేశారు. అనంతరం ఇంటికన్నె గౌడ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండాలని ఆ కంఠ మహేశ్వరుడిని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విరాళాధాత చిలువేరు సమయ గౌడను శాలువాతో సత్కరించి సన్మానించారు.అడిగిన వెంటనే స్పందించి భారీ విరాళం అందజేసినందుకు గాను గౌడ కులస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆ కంఠమహేశ్వరుడి ఆశీర్వాదం వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్ కుమార్ ,చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ మరియు ఇంటికన్నే గౌడ కుల పెద్దలు, ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ,..

## వైద్య విద్యార్థులకు శుభవార్త

- ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
- రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1( వెలుతురు):**
వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పై ఉద్యోగ సంఘాల పెదవి విరుపు

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏఐఆర్ లను వెంటనే ప్రకటించాలి.
- పాక రాజ్ కుమార్ ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ యూత్ కమిటీ మెంబర్ మరియు వర్కింగ్ చైర్మన్ లోకో రన్నింగ్ బ్రాంచ్, కాజీపేట



**వరంగల్ వెలుతురు ఫిబ్రవరి 01:** రైల్వేలలో మూడవ లైను వేస్తూ రైల్వే సేవలను దినదినాభివృద్ధి చేస్తూ వాటి మెయింటెనెన్స్ కోసం స్టాఫ్ ను నియమించడం మాత్రం ఈ ప్రభుత్వం మర్చిపోయింది. దీనివలన కార్మికులపై పని భారం పెరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి ఉద్యోగాల కల్పనపై ఉన్న నిషేధాన్ని తొలగించి కొత్త ఉద్యోగాలను కల్పించాలని కోరుతున్నాం. అలాగే కరోనా సమయంలో ఫ్రీజ్ చేసిన మూడు డిఏలను తక్షణమే రిలీజ్ చేయాలని మరియు ఐ ఆర్ ను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.

## అనారోగ్య సమస్యలు తాళలేక యువకుడి బలవన్మరణం

**కొల్చారం, వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 1:** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో అనారోగ్య సమస్యలు తాళలేక యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం... కొల్చారం గ్రామానికి చెందిన లంబాడి రవి(27) తండ్రి శక్య తపాలా శాఖలో కొల్చారం బీపీఎంగా పనిచేస్తున్నారు. కాగా రవి కొంతకాలంగా పస్కల వ్యాధితో బాధపడుతున్నాడు. రోజుల తరబడి చికిత్స చేయించుకున్నప్పటికీ తగ్గకపోగా లోపల లివర్ సహాపాలు అవయవాలు చెడిపోయాయి. వ్యాధి తీవ్రత ముదిరి కడుపులో నొప్పి మొదలైంది. వ్యాధి మూలంగా రోజురోజుకు అధికమవుతున్న కడుపునొప్పిని భరించలేక 31 జనవరి ఉదయం సుమారు 11 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో కృత తెలియని పురుగుల మందు తాగాడు. అనంతరం ఈ విషయాన్ని భార్యకు చెప్పగా కుటుంబ సభ్యులు బాధితుని హుటాహుటి నా మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని బహదూర్ పల్లి లో గల ఎస్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం రవి మరణించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తారా సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఖేడ్ లో ఘనంగా మార్కండేయ జయంతి



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 01 :** నారాయణఖేడ్ పట్టణం వెంకటాపూర్ క్రాస్ రోడ్ వద్ద మార్కండేయ భవన్ లో శనివారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం బాధ్యులు,కుల బాంధవులు ధ్వజారోహణం మరియు భక్త మార్కండేయుడు ధ్వజాన్ని ఎగురవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మార్కండేయ తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు పాటలు పాడారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ పాల్గొని మాట్లాడారు. భక్తి మార్గంతోనే మోక్షం పొందవచ్చని నిరూపించిన కారణజన్ముడు మార్కండేయుడన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు, కుల బాందవుల కుటుంబసభ్యులు,పట్టణ పెద్దలు యువజన సంఘం బాధ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా మార్కండేయ మహర్షి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 01 :** నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న మహా మార్కండేయ మహర్షి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పద్మశాలి కుల బాంధవులు, పెద్దలు కలిసి ఏకశిలా ధ్వజారోహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి నెల మూడు నుండి ఆరో తేదీ వరకు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నియోజకవర్గ పద్మశాలి కుల బాంధవులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతం, నర్సింలు, సంగన్న, రాఘవులు, గోస్కె శ్రీనివాస్, శివకుమార్, బాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ద

## నేడే రాజకీయ వామపక్షల సదస్సు

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:** కాంగ్రెస్ ఇచ్చిన హామీ "ప్రాణహిత (తుమ్మిడి హెట్టి) వద్ద ప్రాజెక్టు నిర్మించి తాగు,సాగు నీరు అందించాలని. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నేడే మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే భారీ సదస్సును జయప్రదం చేయాలని రాజకీయ వామపక్షు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో CPI(ML) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు రైతులు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులల్లో ఆలోచనా శక్తిని ప్రేరేపించేందుకు రెండో సైన్స్ ఎగ్జిబిషన్

- పాఠశాల డైరెక్టర్ చంద్రికా రెడ్డి, ప్రిన్సిపాల్, టీచర్లు....

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:** విద్యార్థుల్లో సృజనత్మాకత ను వెలికి తీసేందుకు, పాఠాలలోని అంశాలను ప్రయోగత్మక పద్ధతి లో రూపొందించేలా ఓ ప్రైవేట్ పాఠశాల ఎగ్జిబిషన్ ను నిర్వహించి అందరిని ఆకట్టుకుంది. శనివారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సైన్స్ ఇండస్ యూనివర్సల్ స్కూల్ యాజమాన్యం వినూత్నంగా సైన్స్, మ్యాథ్స్, ఆర్ట్స్ లలో వివిధ అంశాలకు సంబంధించి ఎగ్జిబిషన్ ను నిర్వహించింది. మాములుగా సైన్స్ ఫెయిర్ సైన్స్ కు సంబంధించిన అంశాలే నిర్వహిస్తారు అయితే ఇక్కడ సైన్స్ లో ఆసక్తి లేని వారి కోసం మ్యాథ్స్, ఆర్ట్స్ లలో సైతం వివిధ అంశాలను విద్యార్థులు






రూపొందించారు. మొదటి తరగతి నుండి హై స్కూల్ విద్యార్థుల వరకు వివిధ అంశాలతో నమూనాలను రూపొందించారు. ఇక ఇక్కడ ప్రదర్శించిన నమూనాలలో రైలు ఇంజిన్ పనితీరు, తక్కువ ఖర్చు తో నీటి శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, మైక్రో స్కోప్ పని తీరు ఉన్నాయి. ఇక పవన విద్యుత్ ఉత్పత్తి నమూనాను భార్గవ్ రెడ్డి రూపొందించగా, భూమి పరిభ్రమణ గురించి 6వ తరగతి కి చెందిన మొహమ్మద్ షోయబ్ బృందం రూపొందించి సందర్శకులకు చక్కగా వివరించడం విశేషం. శరీరం లో రక్త ప్రసరణ, ఊపిరితిత్తుల పని తీరు, విద్యుత్ శక్తిని యంత్రిక శక్తి గా మార్చే తీరు లాంటివి సైతం ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించగా చూసిన విద్యార్థుల తల్లి తండ్రులను ఆకట్టుకున్నాయి. ఇక వ్యవసాయం, అడవి, ఆక్వారియం, గ్రీన్ హౌస్ లాంటివి గురించి వివరించేలా 6వ తరగతి విద్యార్థిని సాయి తనూష నమూనా ను రూపొందించి వివరించింది. ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి 5వ తరగతి విద్యార్థుల బృందం రూపొందించిన నమూనా సైతం అందరిని ఆక్కట్టుకునేలా ఉంది. ఇక ప్రత్యేకంగా ఆర్ట్స్ గేలరీ చూసే వారందరిని ఆలోచించేలా చేసింది. పిల్లలు రూపొందించిన పెయింట్స్ బాగున్నాయని చెప్పవచ్చు.ఇక ఒకటవ తరగతి విద్యార్థులు సైతం కరెన్సీ నోట్లు, నాణాలు, ధాన్యం మొక్కలు, మొక్కలలో రకాలు, వివిధ జంతువుల జీవన విధానం లాంటివి రూపొందించి చూడటానికి వచ్చిన వారిని మెచ్చుకునేలా చేసింది. ఇలా ఈ రోజు పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ తో సందడి నెలకొంది. ఇక ఇస్రో సంస్థ మంగళ్ యాన్-2 ను చంద్ర గ్రహంలోకి పంపగా, మంగళ్ యాన్-3 పేరుతో రూపొందించిన నమూనాను పాఠశాల ఎంట్రన్స్ లో ఉంచగా ఈ ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన వారు ప్రతి ఒక్కరు పరిశీలించడం గమనార్హం. పిల్లల్లో సృజనత్మకత ను వెలికి తీసేందుకు, క్లాసుల్లో చెపుతున్న పాఠాలను ప్రాక్టికల్ గా చూపించేందుకు విద్యార్థులల్లో ఆలోచనా శక్తిని ప్రేరేపించేందుకు రెండో సారి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ చంద్రికా రెడ్డి తో పాటు ప్రిన్సిపాల్, టీచర్లు పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 12న జహీరాబాద్ లో ఇస్లామియా అక్బర్ ఉల్ ఉలమ్ మద్రాస్సా ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభ

- పవిత్ర ఖురాన్ కంఠస్థం పూర్తి చేసుకున్న మద్రాస్సాకు చెందిన 7 గురు విద్యార్థులు
- ముఖ్య అతిధులుగా రానున్న దేశంలోని ప్రఖ్యాత ముస్లిం పండితులు...

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:** జహీరాబాద్ పట్టణములోని కరీం కాలోనిలో గల ఇస్లామియా అక్బర్ ఉల్ ఉలమ్ మద్రాస్సా కు చెందిన 7 గురు విద్యార్థులు పవిత్ర ఖురాన్ కంఠస్థం పూర్తి చేయడం జరిగిందని మద్రాస్సా నిర్వాకులు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్



పట్టణములోని కరీం కాలోని లో శనివారం సాయంత్రం మద్రాస్సా అధ్యక్షులు సయ్యద్ మంజూర్ హుస్సేన్, ముఫ్తీ నజీర్ అహ్మద్ హుస్సామి, హాఫీజ్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇస్లామియా అక్బర్ ఉల్ ఉలమ్ మద్రాస్సా కు చెందిన 7 గురు విద్యార్థులు పవిత్ర ఖురాన్ కంఠస్థం పూర్తి చేసుకున్న శుభ సందర్బంగా ఫిబ్రవరి 12 బుధవారం, మగ్రిబ్ ప్రార్థనల తర్వాత , మదర్సా వెనుక భాగంలో గల కరీం కాలోని ప్రాంగణంలో ఇన్షాఅల్లాహ్ ఒక బహిరంగ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రఖ్యాత పండితులు మౌలానా అబు అబ్దుల్లా సలేం, ఖమర్ సాహిబ్ చతుర్వేది బీహార్, మౌలానా పిఎం ముజమ్మిల్ సాహిబ్ రషదీ వాలా జాహి, బెంగళూరు వారు ప్రత్యేక ప్రసంగాలు చేయనున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, సమావేశంలో పాల్గొనే వారందరికి విందు ఏర్పాట్లు కూడ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఫిబ్రవరి 12 బుధవారం, మగ్రిబ్ ప్రార్థనల అనంతరం మదర్సా వెనుక భాగంలో గల కరీం కాలోనిలో జరిగే ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల ముస్లిం సోదరులు, సోదరి మణులు, మద్రాస్సా లో విదనభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించగలరని కోరుతూ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మంజూర్ హుస్సేన్, ముఫ్తీ నజీర్ అహ్మద్ హుస్సామి, హాఫీజ్ అబ్దుల్ మజీద్, ఏఎంఐ పట్టణ అధ్యక్షులు అత్తర్ అహ్మద్ కోరారు. చివరగా కార్యక్రమానికి సంభందించిన పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాఫర్ భాయ్ అలియాస్ పప్పు భాయ్, ఆఫ్సర్ భాయ్, మొహిస్సిన్ భాయ్, సలావుద్దీన్ భాయ్, కలీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-02-2025 నుండి 01-03-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

### డీజే, డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్బంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-02-2025 నుండి 01-03-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

### రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) (a) & ( ఎ), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-02-2025 ఉదయం 6:00 నుండి 01-03- 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. ఐజీ ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు,



ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## మృతి చెందిన బీజేపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:** తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్(టి) మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ ఇటీవలే పరమపదించారు. సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో నీరటి సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, అశోక్ ఆర్య, స్వప్నిల్, విలాస్, ప్రశాంత్, సాయి తదితరులు ఉన్నారు



# న్యాయం కోసం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా

**పెద్దపల్లి, ఫిబ్రవరి1( వెలుతురు):**
ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన శనివారం ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమ గా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని మభ్యపెడుతూ వచ్చాడని శిరీష వాపోపోయింది. పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ధర్నాకు దిగినట్లు తెలిపింది. బాధితురాలికి మహిళా సంఘాలు కూడా మద్దతుగా నిలిచాయి. కాగా పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది.

# దేశాభివృద్ధి ప్రోత్సహించేలా బడ్జెట్

## - సీఐఐ చైర్మన్ డీవీ రవీంద్రనాథ్

**అమరావతి,ఫిబ్రవరి1(ఆర్ఎన్ఎ):**
కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ స్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని సీఐఐ చైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. 12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ చైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాది కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్‌ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహర్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామమని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్సపోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంభందించి మంచి నిర్ణయమని లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ చైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు. ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్టు చెప్పారన్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్తా డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని.. వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.

# బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

- బీహార్ ఎన్నికల కోసం మాత్రమే తాయిలాలు
- ఎక్స్ వేదికగా జైరామ్ రమేశ్ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):**
ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది.'వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు భాజపా దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు.. తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ కూడా స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాష్ట్రపతి ముర్ము పై సోనియా, రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎస్టీ మోర్చా నిరసన....

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 01:**
రాష్ట్రపతి ముర్ము పై కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగాబిజెపి ఎస్టి మోర్చా నేతలు, ఇతర నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ , సోనియా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతి ప్రసంగం 'వెరీ బోరింగ్. నో కామెంట్' అని రాహుల్ అంటే సోనియా గాంధీ 'పూర్ లేడీ. చదివీ చదివీ చివరకు అలసిపోయారని, అంత చదవాల్సింది కాదని విడ్డూరంగా , హేళనగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



దేశంలోనే అత్యున్నతమైన రాజ్యాంగ పదవి రాష్ట్రపతి హోదాలో ముర్ము ఉన్నప్పటికీ అగౌరపరిచేలా , కించపరిచేలా రాహుల్ గాంధీ సోనియాగాంధీ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ఇప్పటికైనా రాహుల్ , సోనియా లు బుద్ధి మార్చుకొని తక్షణం రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఇట్టి నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సుబ్బులు బిజిలి సారయ్య, అనిల్ , జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ , నాయకులు రవి నాయక్ , లోకిని శ్రీనివాస్ కట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుడు మెచ్చిన భక్తాగ్రేసుడు మార్కండేయుడు

- జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:**
పరమశివుని అనుగ్రహంతో అమరజీవిగా వరాలు పొందిన మార్కండేయునీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ అన్నారు. శనివారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగర్ శివ మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు ప్రత్యేక పూజలు గావించారు. పద్మశాలి సమాజం తరఫున ప్రతిచోట పట్టణం పల్లెల్లో మార్కండేయ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం పట్ల అభినందించారు. భాగ్యనగర్ ఆలయ కమిటీ ప్రాతినిధ్యం మేరకు ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పెండింగ్ లో ఉన్న నిర్మాణ అభివృద్ధి పనులు ఫలితక దిన పూర్తి చేయాలని ఎండోమెంట్ అధికారులకు సూచించారు. అనంతరం భాగ్యనగర్ పద్మశాలి ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారిని ఘనంగా అభినందించారు.



శ్రీ మార్కండేయ జీవిత చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ జిల్లా అధ్యక్షులు బేత రమేష్, తాలూకా అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్, జిల్లా కన్వీనర్ జక్కుల సత్యనారాయణ, చిలుక



విలాస్, చిప్ప గంగన్న, దాసరి రమేష్, మాటేటి రాజు, రాకేష్, సాయి కృష్ణ, సాయి ప్రశాంత్, సత్యనారాయణ శ్యామల రాజన్న దాసరి ప్రశాంత్ సాయి కృష్ణ పూజారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

**బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 01:**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీ కూలీలను పూర్తిగా విస్మరించ్చిందనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె యం యు) రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు. శనివారం రోజున పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కీయించారని గత బడ్జెట్ కంటే 2



వేల కోట్లు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం ఉపాధి హామీ కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్ కేటాయింపులు పేరుగాలి కానీ తగ్గడం ఏమిటని అన్నారు. దేశ వ్యాప్తంగా 18 కోట్ల పై చిలుకు కూలీలు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్నారని వీరికి సంవత్సరంలో వంద రోజులు పని కల్పించాలంటే ఇప్పుడు కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని, కూలీలందరికి పని కల్పించాలంటే 3 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని అన్నారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే నిధుల కేటాయింపులో కోతలు పెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరణలోచన చేసుకొని కూలీలకు చేతి నిండా పని కల్పించుట కోసం 3 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

# 2025-26 కేంద్ర బడ్జెట్ ని స్వాగతిస్తున్నాము

## బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 01:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మధ్యతరగతి కార్మికులు, ఉద్యోగులకు ఆదాయ పన్నుపై రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపుపై భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ పై కరీంనగర్ బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా పన్నెండు లక్షల వరకు పెంచడం కార్మిక వర్గానికి పెద్ద ఊరట అన్నారు. గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు, కోటి మంది ఆరోగ్య బీమా అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలో 50 కోట్ల పైగా ఉన్న అసంఘటితరంగా కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డులు పై బడ్జెట్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని ,అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసేవరకు బిఎంఎస్ నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల



శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కారు కడిగించిన టీచర్

## విచారణ చేపట్టిన అధికారులు..

## తల్లిదండ్రుల ఆగ్రహం

**అమరావతి,ఫిబ్రవరి1( వెలుతురు):**
ముగ్గురు విద్యార్థులతో ఓ ఉపాధ్యాయురాలు తన కారును కడిగించిన సంఘటన రాజమండ్రి జిల్లా రంగంపేట మండలంలోని వెంకటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. పైగా స్థానిక ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించారు. ఈ సంఘటన గురించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలు.. విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యతనిచ్చే స్థలాలుగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాల ప్రకారం ఉపాధ్యాయులైనా సరే, విద్యార్థుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పని చేయించే ఏ విధానమైనా కూడా విద్యార్థుల విషయంలో అనుకూలంగా ఉండాలన్నారు. ఒకవేళ విద్యార్థులపై పని ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా, బుద్ధులు చెప్పాల్సిన టీచర్లు, ఇలా విద్యార్థులతో పనులు చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పనులు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పిల్లల సంరక్షణ బాధ్యత ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాలకార్మిక చట్టం ప్రకారం, 14 సంవత్సరాల వయస్సులోపు చిన్న పిల్లలు పనుల్లో పాల్గొనడం నిషేధించబడింది. ఇది విద్యార్థులను అనవసరంగా పనిలో బలవంతం చేయడాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరూ పాఠశాలలో చదువు, ఆటలు ఇతర సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనాలని తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం విద్యార్థులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో అనవసరమైన పనుల్లో బలవంతంగా పనిచేయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

# మైసమ్మ జాతర ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుగు మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01:**
మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14వ తేదీ నుండి జరిగే గాంధారి ఖిల్లా మైకమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, హ్యాపీ భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయక్ కోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భార్గవ్ పటేల్, గంజి రాజన్న ఆదివాసీ నాయకులు, సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న, మనుమతుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంతో మూడు మండలాల అలర్ట్

**మూడు మండలాలలో పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలకు సెలవులు ఇచ్చిన అధికారులు**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో గత రెండు రోజులుగా పెద్ద పులి సంచరిస్తున్న విషయం విధితమే. అయితే నియోజకవర్గంలోని కాసిపేట, తాండూర్, బెల్లంపల్లి మండలాలో పులి సంచరించే అటవీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఫారెస్ట్ అధికారులు మూడు రోజులు సెలవులు ప్రకటించారు. అలాగే మూడు మండలాలోని అటవీ ప్రాంతాల ప్రజలు పొలాలకు వెళ్ళవలసి వస్తే గుంపులుగా వెళ్ళవలెనని, చీకట్లో బయట సంచరించరాదని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.



# దానం స్వరం మారుస్తున్నారా...



**హైదరాబాద్, ఫిబ్రవరి1( వెలుతురు):**
గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ లో ఎమ్మెల్యే దానం తీరు చర్చనీయాంశంగా మారింది. నేతలంతా ఓ దారిలో ఉంటే? దానం రూట్ మాత్రం సెపరేట్ అన్నట్లుగా ఉంది. ప్రధానంగా కూల్చివేతల విషయాన్ని వ్యతిరేకిస్తున్నారు. బతుకొచ్చిన వాళ్లపై దౌర్జన్యం చేస్తారా..? అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.'దానం నాగేందర్'? గ్రేటర్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆయన? కొద్దిరోజులకే కాంగ్రెస్ లో చేరారు. అంతేకాదు? పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా కూడా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండగా?. కొద్దిరోజులుగా ఆయనవ్యవహరిస్తున్న తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో చర్చనీయాంశంగా మారింది.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కూడా కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉంది. గతంలో ఆ పార్టీ తరపున పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన? మంత్రిగా కూడా పని చేశారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో మంత్రి అయ్యారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన దానం నాగేందర్?.. బీఆర్ఎస్ పార్టీలో చేరారుబీఆర్ఎస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ 2018 ఎన్నికల్లో టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిపై 28,402 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత పార్టీలో కీలకంగా మారారు. అంతేకాకుండా? 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరపున విక్టరీ కొట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డిపై 22,010 ఓట్ల తేడాతో నెగ్గారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా? బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కు కు తెరలేపింది. దీంతో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్? కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. అంతేకాకుండా? ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓడిపోయారు.బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్? కారు పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో ఫైర్ అవుతూ వచ్చారు. అసలు ఆ పార్టీలో కనీసం గౌరవం ఉండదంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇక అసెంబ్లీ వేదికగా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పరుషపదజాలం ఉపయోగించి వార్నింగ్ కూడా ఇచ్చారు. అప్పట్లో ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.గత కొద్దిరోజులుగా దానం నాగేందర్ తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. దీనికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత? హైదరాబాద్ లోని చెరువులు, నాలాలను రక్షించటమే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. సీఎం రేవంత్ ఆలోచనలతో ఏర్పాటైన హైడ్రాను? ప్రభుత్వంలోని కీలక నేతలంతా స్వాగతిస్తూ వచ్చారు. అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే దానం తీరు సెపరేట్ గా ఉందనే చెప్పొచ్చు. ఆయన నియోజకవర్గ పరిధిలో జరిగిన హైడ్రా కూల్చివేతలను దానం తీవ్రంగా ఖండించారు. ఇలాంటి పనులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటూ కూడా హితవు పలికే ప్రయత్నం చేశారు తాజాగా చింతల్ బస్తీలో జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్ పాత్‌లు ఆక్రమణలను తొలగిం చారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దానం అక్కడికి చేరుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పర్మిషన్ లేకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నిబంధనల మేరకే కూల్చివేతలు చేస్తున్నట్లు అయితే ముందుగా ఓల్డ్ సిటీ నుంచి ప్రారంభించాలంటూ హితవు పలికారు. అక్కడ కూల్చివేతలు చేసిన తర్వాత తన నియోజకవర్గానికి రావాలంటూ కామెంట్స్ చేశారు. తాను హైదరాబాద్ వాడినే ఇక్కడ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనంటూ దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు. కూల్చివేతల విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని? అప్పటివరకు ఆపాల ని కోరారు.నిజానికి నగరంలో హైడ్రాతో పాటు జీహెచ్ఎంసీ కూల్చివే తల విషయంలో దానం నాగేందర్ చాలా సీరియస్ గా స్పందిస్తున్నా రు. అధికారులను తీవ్రస్థాయిలో మందలిస్తున్నారు. కూల్చివేతల నిర్ణయం సరికాదని? ఇలాంటి వాటితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేస్తున్నారు.కొద్దిరోజుల కిందట ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫార్ములా ఈరేస్ కేసుపై స్పందించారు. ఫార్ములా ఈరేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. కేటీఆర్ అరెస్ట్ అంశంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ కూడా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫార్ములా ఈరేస్ కేసులో విచారణ జరుగుతున్న సమయంలో? ఎమ్మెల్యే దానం చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారాయనే చర్చ కూడా వినిపించింది.మొత్తంగా అధికారపక్షంలో ఉన్న దానం నాగేందర్ తీరుపై ఆ పార్టీ నేతల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నాయనే చెబుతున్నారు. ఎమ్మెల్యే దానం తీరు స్వపక్షంలో విపక్షంలా ఉందనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి?!

## లారీ ఢీకొట్టిన బస్సులు... 40 మంది ప్రయాణికులకు గాయాలు

**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి1( వెలుతురు):**
లారీని బస్సులు ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఉండల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద లారీ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తిరుపతి వెళ్తున్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# శాసన మండలి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- **రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1:**
శాసనమండలి ఎన్నికలను అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎం.ఎల్. సి . ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల స్థానానికి, నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ ఎన్నికల కార్యచరణ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవలసిన చర్యల పై నివేదిక అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.





శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఈ నెల 3న విడుదల చేయడం జరుగుతుందని, 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13 లోపు ఉపసంహరణ, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని, 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీ లోపు పరిష్కరించాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రకటనలు / ప్రసారాలను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన వసతులు కల్పించాలని, ఈ నెల 27న ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు లోబడి జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని, బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, జంబో బ్యాలెట్, సాధారణ బ్యాలెట్ బాక్సులను సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని, పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ధ్రువపత్రాలు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అకౌంటింగ్, ఎం.సి.సి. బృందాలు, ఫ్లైయింగ్, స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో కరీంనగర్ - అదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్ లో స్వీకరించడం జరుగుతుందని, తదనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసన మండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1:**
మంచిర్యాల జిల్లాలో రైతులు వ్యవసాయ సాగులో లబ్ధి పొందే విధంగా ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణా అధికారులు, పశువైద్య శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో చేపట్టవలసిన వ్యవసాయ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. సాధారణ పంటలు మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలు, మాల కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. పాడి రైతులు పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, చేపల పెంపకం పై దృష్టి సారించాలని తెలిపారు. అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్, పండ్ల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రభుత్వ పథకాలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ తోటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో రైతులు లబ్ధి కొరకు రాయితీ, కూలి ధరలు, ఆయిల్ ఫామ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంశాలపై వివరించారు. 5 ఎకరాల కంటే తక్కువ భూమి విస్తీర్ణం గల రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లాభ పడేలా వివరించాలని, ప్రతి రోజు 5 నుండి 10 మంది రైతులకు లాభదాయక మార్గాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పోడు భూములు, అటవీ భూములు, గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల క్రింద వెదురు మొక్కలు నాటడం జరుగుతుందని, సెరికల్చర్, అడవి ప్రాంతాలలో వెదురు చెట్ల పెంపకంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలానుగుణంగా పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆధార్ సీడింగ్, ఈ- కె.వై.సి. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతు సమస్యలను తెలుసుకోవాలని, పంటల సాగులో మెళకువలు, పంటలపై అడవి పందుల దాడి నియంత్రణ అంశాలపై రైతులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అమరావతిలో 38వేల కోట్ల పనులు...


**గుంటూరు, ఫిబ్రవరి1( వెలుతురు):**
రాజధాని నిర్మాణ పనులు ఫిబ్రవరి నుంచి వేగం పుంజుకుంటాయని మంత్రి నారాయణ వివరించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఎదురైన న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకుంటూ అమరావతి నిర్మాణానికి అడుగులు వేస్తున్నామని చెప్పారు. రాజధానిలోని నేలపాడులో జరుగుతున్న పనులను మంత్రి నారాయణ పరిశీలించారు...నేలపాడు సమీపంలో 2019 కు ముందే పనులు ప్రారంభమైన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు, వీటిలో జీఏడీ టవర్ తో పాటు మరో నాలుగు టవర్లు,హైకోర్టు రాఫ్ట్ పౌండేషన్ ల వద్ద ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు.ఐదు టవర్లతో పాటు,హైకోర్టు పునాదులు నీటిలో మునిగి ఉండటంతో కొద్ది రోజులుగా ఆ నీటిని బయటికి తోడివేసే పనులు జరుగుతున్నాయి. 2015 జనవరి ఒకటో తేదీన రాజధాని కోసం ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ జారీచేయగా కేవలం 58 రోజుల్లోనే మొత్తం 34 వేల ఎకరాల భూమిని రైతులు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వానికి అప్పగించారని నారాయణ గుర్తు చేశారు.రైతులు భూములిచ్చి ఎంతో త్యాగం చేశారని ప్రపంచంలోనే టాప్ 5 నగరాల్లో రాజధాని ఉండాలని పనులు ప్రారంభించినట్లు చెప్పారు.అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలో నిర్మించే అసెంబ్లీ,అడ్మినిస్ట్రేటివ్ టవర్లు,హైకోర్టు భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మించాలని నిర్ణయించామని మొత్తం కోటీ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాలు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.సచివాలయ అధికారులతో పాటు హెచ్ వోడీ అధికారులు అందరూ ఒకేచోట ఉండేల జీఏడీ టవర్ తో పాటు మరో నాలుగు టవర్లు డిజైన్లు చేశారు.జీఏడీ టవర్ ను 48 అంతస్థులతో 17 లక్షల 3వేల 433 చదరపు అడుగుల విస్తీర్ణంలోనూ, టవర్ 1,టవర్ 2 లను 40 అంతస్తులతో 28.41 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో,టవర్ 3,టవర్ 4 లను 40 అంతస్థుల్లో 23 లక్షల 42 వేల 956 చదరపు అడుగుల్లో నిర్మించేలా డిజైన్ చేసినట్టు తెలిపారు.ఇక హైకోర్టును 8 అంతస్థుల్లో 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అసెంబ్లీని 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 250 మీటర్ల ఎత్తులో వ్యూపాయింట్ వచ్చేలా డిజైన్ చేసినట్టు వివరించారు.అసెంబ్లీ లేని రోజుల్లో టూరిజం ప్రాంతంగా ఉండేలా పక్కా ప్లానింగ్ తో డిజైన్ చేశారని ఈ డిజైన్ల ప్రక్రియ కూడా పూర్తయిందని ...నిర్మాణాలకు సంబంధించి పనులు కూడా ప్రారంభించినట్టు చెప్పారు.వీటితో పాటు మరో కోటీ 24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు సంబంధించిన 4053 అపార్ట్ మెంట్ ల నిర్మాణం కూడా గతంలోనే ప్రారంభించినట్టు తెలిపారు.వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత టీడీపీ మీద కక్షతో ఈ నిర్మాణాలన్నీ నిలిపివేసిందని మంత్రి నారాయణ ఆరోపించారు...ఐకానిక్ భవనాల పునాదులు నీటిలోనే ఏళ్లతరబడి ఉండిపోవడంతో ఐఐటీ నిపుణల నివేదిక ఆధారంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం అస్తవ్యస్థ పాలనతో అమరావతికి అనేక న్యాయసమస్యలు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యల పరిష్కారం చేసి ముందుకెళు_న్నామన్నారు...సీఎం చంద్రబాబు అమరావతిలో పర్యటించే నాటికి ఇదంతా అడవిగా ఉందని....వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేయాలని సీఎం తనను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.తనకు రెండోసారి కూడా మున్సిపల్ శాఖ మంత్రి బాధ్యతలు అప్పగించి అమరావతి నిర్మాణంపై కీలక ఆదేశాలు ఇచ్చారని అన్నారు...న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కమిటీలు వేసి ముందుకెళ్లామన్నారు...రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రెండు విడతల కౌలు నిధులను కూడా జమచేశామన్నారు. ఇప్పటివరకూ అమరావతి నిర్మాణం కోసం 38వేల 571 కోట్ల విలువైన 40 పనులకు టెండర్లు పిలిచామని ఈ నెలాఖరునాటికి అన్ని పనులకు టెండర్లను పిలిచి ఫిబ్రవరి రెండో వారం నుంచి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తామని మరోసారి స్పష్టం చేసారు.



cinema

# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.



# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది

## - సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.

# రష్మిక డెడికేషన్‌కు హాట్సాఫ్

## - విక్కీకౌశల్

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొం టుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుం డటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.







# తండేల్ ప్రీ రిలీజ్ వేడుక వాయిదా




నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా శనివారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. "ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్" అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

# తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.




# సైఫ్ అలీఖాన్ కొడుకు సినిమా ఫస్ట్‌లుక్ రిలీజ్

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షాన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.

# మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.



# 55 లక్షలకు కిడ్నీ.... దాతకు 5 లక్షలతో సరి




**హైదరాబాద్, ఫిబ్రవరి1( వెలుతురు):**

హైదరాబాద్ కిడ్నీ రాకెట్ కేసులో సంచలన విషయాలు నమోదవుతున్నాయి. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆసుపత్రిపై ఆకస్మిక దాడి చేసిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ముఠాలో కీలకంగా వ్యవహరించి పరారీలో ఉన్న ఇద్దరు వైద్యులు, నలుగురు బ్రోకర్ల కోసం గాలిస్తున్నారు. ఒక కారు, 5 లక్షల నగదు, పది ఫోన్లు, సర్జరీ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిరుపేదలే టార్గెట్‌గా కిడ్నీ కాలాడీలు రెచ్చిపోయినట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది. 2023 నుంచి ఇప్పటివరకూ దాదాపు 90 కిడ్నీమార్పిడి ఆపరేషన్లు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కిడ్నీదాతలు, గ్రహీ తలతోపాటు వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి ఈముఠా కిడ్నీ రాకెట్ నడిపినట్లు గుర్తించారు. ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 55లక్షలకు పైగా తీసుకున్నట్లు పోలీసుల ఎంక్వైరీలో తేలింది. హైదరాబాద్‌కు జనని ఆస్పత్రికి చెందిన డాక్టర్ సిద్ధంశెట్టి అవినాశ్ కు విశాఖకు చెందిన లక్ష్మణ్ పరిచయమయ్యాడు. కిడ్నీరాకెట్‌కు సహకరిస్తే? ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు 2.5 లక్షలు ఇస్తామని, దాతలు, గ్రహీతలు, వైద్య బృందాన్ని తామే తీసుకొస్తామని ఆఫర్ ఇవ్వడంతో కిడ్నీ రాకెట్‌కు సహకరించాడు. అవినాశ్‌కు చెందిన జనని ఆసుపత్రిలో 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు 40–50 వరకు కిడ్నీ మార్పిళ్లు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అయితే పలు సమస్యలతో జనని ఆసుపత్రిని 2024 జూన్‌లో మూసేసిన అవినా శ్.. తర్వాత సరూర్‌నగర్ లోని అలకనంద ఆసుపత్రి ఎండీ సుమం త్‌తో టైఅప్ పెట్టుకున్నాడు. తర్వాత ఒక్కో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవినా శ్ లక్ష, సుమంత్ లక్షన్నర చొప్పున పంచుకున్నారు. అలకనంద ఆస్పత్రిలో గతేడాది డిసెంబరులోనే దాదాపు 20కిపైగా కిడ్నీమార్పిడి ఆపరేషన్లు జరిగినట్లు తెలుస్తోంది. అంతేకాదు నగరంలోని జనని, అలకనంద, అరుణ ఆస్పత్రులతో పాటు పలు ఆస్పత్రుల్లో మొత్తంగా 90 ఆపరేషన్లు చేసిన పోలీసులు నిర్ధారించారు. కిడ్నీల దందాలో ఆరితేరిన విశాఖకు చెందిన పవన్, అతడి అనుచరుడు పూర్ణ సహాయంతో వేరు రాష్ట్రాల నుంచి వైద్యులు, సహాయకులను తీసుకొచ్చి కిడ్నీ రాకెట్ నిర్వహించారని పోలీసులు చెబుతున్నారు. ప్రధాన ముద్దాయి పవన్ కనుసన్నల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోనూ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసినట్లు తేల్చారు. మరోవైపు పవన్ ముఠా ఒక్కో మార్పిడికి కిడ్నీ గ్రహీతల నుంచి 55 లక్షలకుపైగా వసూలు చేసి.. దాతకు 5 లక్షలు, జనని ఆస్పత్రి నిర్వాహకుడు అవినాశ్‌కు రెండున్నర లక్ష, ఆపరేషన్ చేసిన వైద్యులకు 10 లక్షలు, థియేటర్ సహాయకులు ఐదుగురికి 30 వేల చొప్పున పంచేవారని పోలీసులు ఎంక్వైరీలో తేలింది. పరారీలో ఉన్న పవన్ కోసం గాలిస్తున్న పోలీసులు కిడ్నీ రాకెట్ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్నారు. మరిన్ని వివరాలు రాబట్టేందుకు స్పెషల్ టీంతో దర్యాప్తు చేస్తున్నారు.

# ఆ ముగ్గురు అలా అయిపోయేరేం



**గుంటూరు, ఫిబ్రవరి1( వెలుతురు):**

పాపం.. అధికారంలో లేనప్పుడే ఈ బ్యాచ్ హవా పార్టీలో మామూలుగా లేదు. కానీ ఇప్పుడు కేంద్రంలో, ఏపీలో అధికారంలో ఉన్నప్పటికీ పట్టించుకునే వారే లేరు. పూర్తిగా పాత బ్యాచ్ ను పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. 2014 రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి 2024 వరకూ సోము వీర్రాజు బ్యాచ్ హవా బీజేపీలో ఒక మాదిరిగా ఉండేది. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు సోము వీర్రాజు ఎమ్మెల్సీ అయ్యారు. తర్వాత కన్నా లక్ష్మీనారాయణను తప్పించి బీజేపీ అధ్యక్ష పదవిని తాను చేపట్టారు. కానీ ఇప్పుడో అస్సలు సోము వీర్రాజు అనే వ్యక్తి ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థితులు ఏపీ బీజేపీలో నెలకొన్నాయి. పార్టీ పదవులతో పాటు ప్రభుత్వ పదవులు కూడా కనుచూపు మేరలో వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.నాడు కీలకభూమిక పోషించి... సోము వీర్రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, జీవీఎల్ నరసింహారావు వంటి వారు నాడు ఏపీ బీజేపీలో కీలక భూమిక పోషించారు. అయితే వీరికి వైసీపీ ముద్ర పడింది. నాడు కూటమి ఏర్పాటు కాకుండా అడ్డుపడటానికి కూడా వీరు ప్రయత్నించారన్న ఆరోపణలున్నాయి. చంద్రబాబు పై ఆగ్రహావేశాలు... వైఎస్ జగన్ పై సాఫ్ట్ కార్నర్ తో వెళు తుండటంతో వారికి సహజంగానే ఆ ముద్ర పడింది. ఆ ముద్ర నుంచి బయటపడేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. భవిష్యత్ లోనూ వస్తాయన్న ఆశలే?దు. నమ్మకం లేదు. తమ స్థానాలను కొందరు హైజాక్ చేసుకుని వెళుతున్నారన్న సత్యాన్ని వారు గ్రహించినట్లే కనపడుతుంది. అందుకే సైలెంట్ గా ఉండిపోతూ కలసి వచ్చే కాలం కోసం ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలవుతుంది. అయితే ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో వీరితో పాటు వీరి వర్గానికి చెందిన వారికి ఎవరికీ ప్రాధాన్యత దక్కలేదు. చంద్రబాబు అవసరం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అవసరం కావడంతో ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వారిని సహజంగా కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకోదు. ఎందుకంటే గత ఐదేళ్ల పాటు చంద్రబాబు పై ఒంటికాలు మీద లేచి వాళ్లందరినీ ఇప్పుడు పరోక్షంగా చంద్రబాబు అణిచివేస్తున్నారన్న టాక్ బీజేపీ వర్గాల్లో బలంగా వినిపిస్తుంది. ఏపీలో బీజేపీ ఒంటరిగా బలోపేతం అయ్యే అవకాశాలు లేవని గ్రహించిన కేంద్ర నాయకత్వం కూడా ఎన్నో కొన్ని సీట్లు కూటమితో కలసి వెళితేనే బెటర్ అన్న నిర్ణయానికి వచ్చినట్లుంద పవన్ కల్యాణ్. పార్టీ నేతలకంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంటేనే ఎక్కువ గురి. అందుకే పవన్ కల్యాణ్ పైనే ఎక్కువ ఆధారపడి బీజేపీ తన ప్రయాణాన్ని ఏపీలో సాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే తప్ప ఈ అవుట్ డేటెడ్ లీడర్లను మళ్లీ అందలం ఎక్కించాలని ఎంత మాత్రం అనుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నాలుగేళ్లలో ఈ బ్యాచ్ కు మాత్రం ఎలాంటి అవకాశాలు దక్కే ఛాన్స్ కనిపించడం లేదు. దీంతో వీరు వచ్చే ఎన్నికల వరకూ వెయిట్ చేసి రెచ్చిపోవాలా? లేక మౌనంగా ఉండాలా? అన్నది రిజల్ట్ తర్వాత మాత్రమే డిసైడ్ అవుతుంది. కానీ ఈనాలుగేళ్లలో మాత్రం వీరికి ప్రాధాన్యత దక్కే అవకాశం లేదనే ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయనడంలో సందేహం లేదు.

# తొక్కిసలాట ఘటనతో ప్రభుత్వం అప్రమత్తం

- కుంభమేళాలలో పలు మార్పులకు శ్రీకారం
- మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి1( వెలుతురు):**

ప్రపంచంలో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉత్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇవి ఉత్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతాయి. ఈ మహా కుంభమేళాలో మున్ముందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇంలాంటి కీలక మార్పులు తీసుకున్నారు. ఈ సారి భక్తుల రద్దీని నియంత్రించడానికి, ముఖ్యంగా ప్రధాన ఘాట్ల దగ్గర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది. ప్రతి గంటకు ఒక సెట్ కొంతమంది భక్తులను మాత్రమే అనుమతించడం ద్వారా రద్దీని కంట్రోల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యమైన ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడం, భక్తులకు బాగా ప్రాధాన్యత ఇవ్వడం, వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఈ చర్యలు తీసుకోబడినట్లు ప్రభుత్వం తెలిపింది. మహా కుంభమేళా ప్రాంతంలో పర్యటించే భక్తుల రవాణాను బాగా కంట్రోల్ చేయడం కోసం ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్ జోన్' అమలు చేయాలని నిర్ణయించారు. అంటే భక్తులు ప్రదేశంలో అడుగు పెట్టే ముందు తమ వాహనాలను ఆయా ప్రాంతాలలో మాత్రమే పార్క్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వీలైనంత వరకు అందరికీ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ జామ్, రద్దీని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. ఈసారి



మహా కుంభమేళాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించారు. ప్రత్యేకంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు ఆ ప్రాంతంలో ప్రవేశించకుండా ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో భక్తులు ఆన్‌లైన్‌లో ముందుగా తమ వాహనాన్ని నమోదు చేసుకుని మాత్రమే పర్యటనకు రావాల్సి ఉంటుంది. ఈ చర్యకు అనుగుణంగా, వాహనాల సంఖ్యను కూడా నియంత్రించేందుకు ఇది సహాయపడుతుంది. భక్తుల రవాణా సరళతను పెంచేందుకు, ప్రయాగ్ రాజ్ నగరంలో వన్ వే రూట్ వ్యవస్థ అమలు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమైన ప్రాంతాలకు, ఘాట్ల దగ్గరకు వెళ్లే దారులను ఒకవైపుగా మార్చి, మరో వైపు నుంచి రాకపోకలను పూర్తిగా వేరే రూట్లతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా భక్తుల రవాణా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా ఉండాలని ప్రభుత్వం ఆశిస్తోంది. మహా కుంభమేళాలో ఇతర సంవత్సరాల్లో వీఐపీ పాస్‌లు ఇచ్చి, ముఖ్య అతిథులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుండగా, ఈసారి యూపీ ప్రభుత్వం ఒక సంచలనం నిర్ణయం తీసుకుంది. 'వీఐపీ పాస్‌లు' ఇకపై ఇవ్వడం లేదని ప్రకటించారు. ఈ విధానం ద్వారా వీఐపీలు, సర్వసాధారణ భక్తులకు సమానమైన అవకాశం కల్పించబడుతుంది. ఈ నిర్ణయం వల్ల ప్రజల మధ్య అసమానతలు తగ్గిపోతాయని ప్రభుత్వం భావిస్తుంది. అంతేకాక ఇందులో వీఐపీ పాస్‌ల ద్వారా ఏర్పడే అనవసరమైన రద్దీని కూడా తొలగించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతీ సంవత్సరం కోట్లాది మంది భక్తులు కుంభమేళాలో పాల్గొంటూ తమ ఆధ్యాత్మిక మొక్కులను తీర్చుకుంటారు.

# ప్రధానులుగా ఉంటూ బడ్జెట్ సమర్పణ

- నెహ్రూ నుంచి రాజీవ్ వరకు పలువురికి అవకాశం
- ఎక్కువసార్లు మొరార్జీకి దక్కిన ఛాన్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1( వెలుతురు):**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ ఉభయసభలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. మోదీ 3.0 పాలనలో మిగిలిన కాలంలో ముఖ్యమైన ఆర్థిక ప్రకటనలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలపై ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఈ బడ్జెట్ కీలకంగా మారనుంది. భారతదేశ బడ్జెట్ చరిత్రను చూస్తే అనేక ముఖ్యమైన అంశాలు ఉన్నాయని చెప్పవచ్చు. వాటిలో ముఖ్యంగా ఆర్థిక మంత్రులు మాత్రమే కాకుండా, ప్రధానమంత్రులు కూడా బ్జడెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు ఉన్నాయి. భారతదేశ తొలి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ 1958లో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన తొలి ప్రధానమంత్రిగా నిలిచారు. ఈ సంవత్సరంలో ముంద్రా కుంభకోణం నేపథ్యంలో అప్పటి ఆర్థిక మంత్రి టీటీ కృష్ణమాచారి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ క్రమంలో నెహ్రూ స్వయంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించి, 1958లో కేంద్ర బ్జడెట్‌ను సమర్పించారు. మొరార్జీ దేశాయ్ 1977 నుంచి 1979 వరకు భారతదేశంలో జనతా పార్టీతో ప్రధానమంత్రిగా సేవలందించారు. ఆయన కేవలం ప్రధానమంత్రిగా మాత్రమే కాకుండా, ఆర్థిక మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన భారతదేశంలో అత్యధిక సంఖ్యలో కేంద్ర బడ్జెట్ లను ప్రవేశపెట్టిన రికార్డ్ కలిగి ఉన్నారు. మొత్తం 10 బడ్జెట్లతో ఆయన రికార్డు సృష్టించారు. ఇందులో 8 వార్షిక బడ్జెట్, 2 తాత్కాలిక బడ్జెట్లు ఉన్నాయి. 1959 నుంచి 1963 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆయన, 1962లో తాత్కాలిక బడ్జెట్ ను సమర్పించారు. భారతదేశ తొలి మహిళా



ప్రధాన మంత్రి అయిన ఇందిరా గాంధీ 1969లో ప్రధాన మంత్రి అయ్యారు. ఆ సంవత్సరం, మొరార్జీ దేశాయ్ రాజీనామా చేసిన తర్వాత, ఆయన ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలను స్వీకరించి ఆమె 1970లో బడ్జెట్ ను సమర్పించారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 1987లో, అప్పటి ఆర్థికమంత్రి వి. పి. సింగ్‌ను పదవి నుంచి తొలగించిన తర్వాత కొంతకాలం ఆర్థిక శాఖ బాధ్యతలను చేపట్టారు. ఆ సమయంలో, ఆయన కొన్ని కీలక ఆర్థిక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక నిపుణుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 1991 నుంచి 1996 వరకు పి.వి. నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఆయన సమర్పించిన 1991 బడ్జెట్ భారతదేశ ఆర్థిక చరిత్రలో ఒక మలుపు మలుపు అని చెప్పవచ్చు. ఇది భారత ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వంటి నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిం ది. 1994లో ఆయన సమర్పించిన బ్జడెట్‌లో సేవా పన్ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రస్తుతం ఇది ప్రభుత్వం ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. ఇలా ప్రధానమంత్రులు, కేవలం దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణం చేయడం మాత్రమే కాకుండా, ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలతో దేశం ప్రగతిని ప్రేరేపించారు.

# కడప-బెంగళూరు రైల్వేలైన్ పట్టాలెక్కేనా!

- ముద్దనూరు-ముదిగుబ్బ లింకు పేరుతో కాలయాపన
- 15 ఏళ్లుగా పెండింగులోనే రైల్వేలైన్ అలైన్‌మెంట్
- విశాఖ రైల్వేజోన్‌తో రాష్ట్రంలోని రైల్వేలైన్లు పూర్తవుతాయని సింఎం ప్రకటన

**కడప ఫిబ్రవరి1( వెలుతురు):**

కడప–బెంగళూరు రైల్వేలైన్ పనులకు కదలిక ఎప్పుడో తెలియడం లేదు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దానికిపైగా రైల్వేలైన్ అలైన్‌మెంట్ పనులు ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2006లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో రూ.2,705 కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాయి. ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరణానంతరం రైల్వేలైన్ మూలనపడింది. మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయలేదనే పేరుతో కేంద్రంలోని బిజెపి సర్కారు నాటకమాడుతోంది. విశాఖకు రైల్వేజోన్ రావడం ద్వారా రూ.70 వేల కోట్లతో రాష్ట్రంలోని రైల్వేలైన్లింటినీ పూర్తి చేస్తామని కడప జిల్లా మైదుకూరు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఫిబ్రవరి ఒకటి నుంచి పార్లమెంట్ సెషన్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యం కడప–బెంగళూరు రైల్వేలైన్ చర్చనీయాంశమైంది. కడప నుంచి పెండ్లిమర్రి, నందిమండలం మీదుగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, చిన్నమండెం, మదనపల్లి, చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు, కర్ణాటక లోని మాడగట్ట నుంచి కోలార్ వరకు రైల్వేలైన్ అలైన్‌మెంట్‌కు రూపకల్పన జరిగింది. రెండు రైల్వే జోన్ల పరిధిలో 257 కిలోమీటర్ల మేర నాలుగు దశల్లో రైల్వేలైన్



పనులు చేపట్టాల్సి ఉంది. 205 కిలోమీటర్లు మనరాష్ట్రం పరిధిలో ఉండగా, మిగతాది కర్ణాటక పరిధిలో ఉంది. మెదటి దశలో రూ.358 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్‌తో కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21 కిలోమీటర్ల వరకు 10 శాతం రైల్వేలైన్ పనులు పూర్తి అయ్యాయి. 2013 భూసేకరణ చట్టం కింద సౌత్ సెంట్రల్, సౌత్ వెస్ట్రరన్ జోన్ల మిగిలిన భూసేకరణ, సర్వే పనులు పూర్తి చేయాల్సి ఉంది. సౌత్ వెస్ట్రరన్ జోన్ కర్ణాటక పరిధిలో ఉండడంతో ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి. కేంద్ర బడ్జెట్‌లో 2017–18లో రూ.175 కోట్లు, 2022–23లో రూ.289 కోట్ల అత్తెసరు కేటాయింపుల నేపథ్యంలో పనులు ముందు కు సాగలేదు. 2023–24 కేంద్ర బడ్జెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించకపోవడంతో నిధుల విడుదల ఆగిపోయింది. 2023–2024లో అప్పటి వైసిపి సర్కారు నిధుల లేమి కారణంతో కడప జిల్లాలోని ముద్దనూరు, అనంతపురం జిల్లాలోని ముదిగుబ్బ రైల్వేలైన్ కూడలి వరకు సుమారు 82 కిలోమీటర్ల మేర పనులు చేపడితే తక్కువ ఖర్చుతో బెంగళూరు లైన్ సదుపాయం అందుబాటు లోకి వచ్చేఅవకాశం ఉందని లేఖరాసింది. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయలేదనే పేరుతో కేంద్రంలోని బిజెపి సర్కారు కడప–బెంగుళూరు రైల్వేలైన్ పనులను అటకెక్కించింది. ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com